- ‘బయానిక్‌ఐ’తో అంధులకు చూపు
- చైనా మహిళకు రెండు గర్భాశయాలు
- ఆఫీసులోనే గుండెపోటుతో ఐటీ ఉద్యోగి మృతి
- సునీతను తీసుకొచ్చేందుకు స్పేస్‌ఎక్స్ ప్రయోగం
- పాకిస్థాన్‌లో ఆరు మంత్రిత్వశాఖల మూసివేత

..లోపలి పేజీల్లో

మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA

పోటీ పరీక్షలు, అకడమిక్‌కు సంబంధించిన మెటీరియల్ నేటి ‘నిపుణ’ ఈ పేపర్‌లో..

సోమవారం MONDAY 30.9.2024 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 14 Pages: 14 | సంపుటి (Volume): 14 ‖ సంచిక (Issue): 96 ‖ వెల (Price) రూ.6.50 | త్రయోదశి

సోమవారం, సూర్యోదయం: 6-06, సూర్యాస్తమయం: 6-05. శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయనం వర్ష రుతువు భాద్రపద మాసం కృష్ణ పక్షం తిథి: త్రయోదశి రాత్రి 7-08 వరకు. నక్షత్రం: మఖ ఉదయం 6-18 వరకు, తదుపరి పూర్వఫల్గుణి. వర్జ్యం: పగలు 3-18 నుంచి సాయంత్రం 5-06 వరకు. రాహుకాలం: ఉదయం 7-36 నుంచి ఉదయం 9-06 వరకు. దుర్ముహూర్తం: పగలు 12-29 నుంచి పగలు 1-17 వరకు, పునర్ దుర్ముహూర్తం: పగలు 2-53 నుంచి పగలు 3-41 వరకు. అమృతకాలం: రాత్రి 2-04 నుంచి తెల్లవారుజామున 5-52 వరకు.

PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline




కార్వాన్‌లోని మూసీ పరీవాహక దరియాబాగ్ బస్తీ వాసులను ఉద్దేశించి ప్రసంగిస్తున్న శాసనమండలిలో ప్రతిపక్షనేత మధుసూదనాచారి




ఆదివారం హైదర్షాకోట్‌లోని మూసీ, హైడ్రా బాధితుల ఇండ్లను పరిశీలించి నిరసనలో పాల్గొన్న మాజీ మంత్రులు హరీశ్‌రావు, సబితా ఇంద్రారెడ్డి, గంగుల కమలాకర్, మల్లారెడ్డి, ఎమ్మెల్యేలు వివేకానంద, సంజయ్, కౌశిక్‌రెడ్డి, బీఆర్‌ఎస్ నేతలు ఎర్రోళ్ల శ్రీనివాస్, కార్తీక్‌రెడ్డి, కాలేరు వెంకటేశ్ తదితరులు



హైదరాబాద్ బండ చెరువు సమీపంలోని కాలనీవాసులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మల్లి రాజశేఖర్‌రెడ్డి



హైడ్రాతో భయాందోళన చెందుతున్న వారికి భరోసా కల్పిస్తున్న సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి



చైతన్యపురి డివిజన్‌లోని ఫణిగిరిలో హైడ్రా బాధితుల గోడువింటున్న ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి

# రాతి గుండె రేవంత్

## పిచ్చోడి చేతిలో రాయిలా కాంగ్రెస్ పాలన

**పేదల బతుకులు ఆగం చేసి సుందరీకరణా?.. రియల్ ఎస్టేట్ బ్రోకర్‌లా పనిచేస్తున్న సీఎంకు బుద్ధిచెప్తం**

**మూసీ అభివృద్ధి ముసుగులో రియల్ ఎస్టేట్ దందా.. 30 ఏండ్ల కింద కట్టిన ఇండ్లను కూలుస్తరా?**

**పేదల కండ్లలో రక్తం చూస్తున్న రేవంత్ సర్కార్ .. కాంగ్రెస్ చెయ్యి గుర్తు తీసేసి బుల్డోజర్ పెట్టుకోండి**

**లక్షన్నర కోట్లు ఎక్కడి నుంచి తెచ్చి పెడ్తరు?.. ఇండ్లు కూల్చి వరల్డ్ బ్యాంకుకు భూముల తాకట్టు: హరీశ్**

**మూసీ పరీవాహక ప్రాంతాల్లో బీఆర్‌ఎస్ నేతల పర్యటన.. కూల్చివేతల బాధితులకు భరోసా**

*ఎవరి కోసం మూసీ సుందరీకరణ చేపడుతున్నారో.. ఇందులో ఎవరెవరి హస్తమున్నదో బట్టబయలు చేస్తం.. 30 ఏళ్ల క్రితం కట్టుకున్న పేదల ఇండ్లను కూల్చడానికి ఇదేం మీ అయ్య జాగీరు కాదు* - హరీశ్

హైదరాబాద్ సిటీబ్యూరో, సెప్టెంబర్ 29 (నమస్తే తెలంగాణ) : ప్రజలకు రక్షణ ఇవ్వాల్సింది పోయి మూసీ సుందరీకరణ పేరిట కాంగ్రెస్ సర్కార్ పేదల బతుకులను ఆగం చేస్తున్నదని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు మండిపడ్డారు. మూసీ వెంట బడుగు వర్గాలు కట్టుకున్న ఇండ్లను కూలగొట్టి ప్రపంచ బ్యాంకుకు భూములను కుదువపెట్టేందుకు సీఎం రేవంత్‌రెడ్డి సిద్ధమయ్యారని విమర్శించారు. పేదల జీవితకాల కష్టార్జితాన్ని కూల్చివేసి కట్టించేవి రిసార్టులు, హోటళ్లా? అని ప్రశ్నించారు. మూసీ అభివృద్ధి పేరిట కాంగ్రెస్ సర్కార్ పేదల కండ్లలో రక్తం చూస్తున్నదని › 2వ పేజీలో



## బావమరిదికి అమృతం పేదలకు విషమా?

**లీగల్ నోటీసులతో నోరు మూయించలేవు**

**బావమరదికి టెండర్లు ముమ్మాటికీ నిజం**

**అశోక్‌చవాన్‌లాగా రాజీనామా తప్పదు**

**బీజేపీ దోస్తులు కూడా నిన్ను కాపాడలేరు**

**ముఖ్యమంత్రి రేవంత్‌కు కేటీఆర్ హెచ్చరిక**

**హైడ్రా, మూసీ బాధితులకు భరోసా** › 2

అక్రమ నిర్మాణాలపైకి

## బుల్డోజర్లు వెళ్తే తప్పా?



**ప్రభుత్వం చూస్తూ ఊరుకోవాలా?**

**హైడ్రాకు ఎవరైనా ఒకటే: శ్రీధర్‌బాబు**

**ఆస్తులను కాపాడటం ప్రభుత్వ బాధ్యత: భట్టి**

› 2

# మెట్రో.. వంకర టింకర

## మళ్లీ మారిన రెండోదశ అలైన్‌మెంట్




**పట్టాలెక్కకముందే మారిన మెట్రో-2లెక్కలు**

**70 నుంచి 116.2 కి.మీ.కు ప్రతిపాదనలు**


**జనమే లేని ఫోర్త్‌సిటీ వైపు రూటు మళ్లింపు**

**కేంద్ర, రాష్ట్ర భాగస్వామ్యంతో నిర్మాణం!**

**32,237 కోట్లకు పెరిగిన అంచనా వ్యయం**

ఇప్పటివరకు రెండో దశలో మెట్రో కారిడార్లను ప్రతిపాదించినప్పుడు రెండు మార్గాల్లో మెట్రో కారిడార్‌ను ఎయిర్‌పోర్టు టర్మినల్ వరకు వెళ్లేలా ప్రతిపాదించారు. ఇందులో ఒకటి నాగోల్ నుంచి ఎల్బీనగర్, చాంద్రాయణగుట్ట, మైలార్‌దేవ్‌పల్లి, జల్‌పల్లి పీ7 రోడ్డు మీదుగా విమానాశ్రయం లోపలికి, అదేవిధంగా ఆరాంఘర్, కొత్తహైకోర్టు, శంషాబాద్ మీదుగా ఎయిర్‌పోర్టు లోపలికి ప్రతిపాదించారు. ఇదిలా ఉండగానే మళ్లీ మార్పులు చేసి నాగోల్ నుంచి ఇన్నర్ రింగు రోడ్డు మీదుగా ఆరాంఘర్, శంషాబాద్ మీదుగా ఎయిర్‌పోర్టు లోపలికి మెట్రో మార్గాన్ని తాజాగా ప్రతిపాదించామని మెట్రో ఎండీ ఎన్వీఎస్ రెడ్డి ప్రకటించారు.

హైదరాబాద్ సిటీబ్యూరో, సెప్టెంబర్ 29 (నమస్తే తెలంగాణ): రెండోదశ మెట్రోలో ప్రతిపాదిత కారిడార్లు అష్టవంకర్లు తిరుగుతున్నాయి. రోజుకో మాట, పూటకో పాట అన్నట్టుగా రెండో దశ మెట్రోను మార్పులు చేర్పులతో రేవంత్ సర్కారు కాలయాపన చేస్తున్నదే తప్ప... క్షేత్ర స్థాయిలో మెట్రోపనులు మాత్రం పట్టాలెక్కడం లేదు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 10నెలలు కావస్తున్నా..రెండోదశ మెట్రో కారిడార్లు ఇంకా ఫైనల్ కాలేదు. మొదటి దశ మెట్రో రైలు విజయవంతంగా నడుస్తుండగా, దానికి అనుబంధంగా నగరంలో పలుమార్గాల్లో మెట్రోను అందుబాటులోకి తీసుకు రావాల్సిన కాంగ్రెస్ ప్రభుత్వం మాటలకే పరిమితమైంది. తాజాగా ఆదివారం మెట్రో రెండోదశ కారిడార్ల వివరాలను హైదరాబాద్ మెట్రో ఎండీ ఎన్వీఎస్ రెడ్డి ప్రకటించారు. మొన్నటివరకు 70 కి.మీ. మేర రెండోదశ మెట్రో › 10వ పేజీలో




## మంత్రి ఉత్తమ్‌కు పితృ వియోగం

అనారోగ్యంతో తుదిశ్వాస విడిచిన పురుషోత్తంరెడ్డి

భౌతికకాయానికి ప్రముఖుల నివాళి › 10

## ఒకే హాల్‌టికెట్‌తో ఏడు పరీక్షలు

రోజుకో కొత్త హాల్‌టికెట్‌తో వెళ్తే అనుమతించరు › 9

అక్టోబర్ 21 నుంచి 27 వరకు గ్రూప్-1 మెయిన్ పరీక్షలు

## రుణమాఫీ తర్వాతే రైతుభరోసా

**మంత్రి తుమ్మల స్పష్టీకరణ.. మాఫీ పూర్తిపై స్పష్టత కరువు**

**మరో వారంలో వరికోతలు .. ఊసేలేని రైతు భరోసా**



హైదరాబాద్, సెప్టెంబర్ 29 (నమస్తే తెలంగాణ): ఎప్పుడో ఆగస్టు 15 వరకు పూర్తి చేస్తామన్న రుణమాఫీ ఇప్పటికీ పూర్తి కాలేదు. ఎప్పుడో జూలైలో ఇవ్వాల్సిన రైతు భరోసా పెట్టుబడిసాయం ఇప్పటికీ పైసా రాలేదు. ఇక ఇప్పుడు › 7వ పేజీలో

## మాఫీ మరిచిన సర్కార్

క్రాప్‌లోన్ ఫ్యామిలీ గ్రూపింగ్ పూర్తి

4.25 లక్షల కుటుంబాల ఎదురుచూపులు

ఇంకా మిగిలిన 30 రకాల సమస్యలు

2 లక్షలపైన రుణాలపై తేల్చని ప్రభుత్వం

సర్వేలపై అధికారులు, బ్యాంకర్లకు అస్పష్టత

పంటరుణాలపై వీడని అయోమయం › 7



## పొంగులేటి డాటాపై విశ్లేషణ

**5 రకాల ఆర్థిక నేరాలపై లోతైన ఈడీ పరిశీలన**

**రెండ్రోజుల సోదాల్లో కీలక డాక్యుమెంట్లు, పలు దస్త్రాలు, డిజిటల్ సామగ్రి స్వాధీనం** › 10


**తనయుడి క్రిప్టో ఖాతాలు, లావాదేవీలపైనా దృష్టి**

## హర్యానా ఎన్నికలకు హైదరాబాద్ సొమ్ము

› 10

**రూ.650 కోట్లు తరలించేందుకు రంగం సిద్ధం**

**ఇప్పటికే హవాలా ద్వారా 100 కోట్లు తరలింపు?**






## 9 ఏండ్ల బాలికపై లైంగికదాడి

**నిందితుడి ఇంటికి గ్రామస్థుల నిప్పు** › 12

**సిద్దిపేట జిల్లా గురువన్నపేటలో ఉద్రిక్తత**

**గ్రామంలో 144 సెక్షన్.. పల్లా పరామర్శ**